102)రామక్రియ

ప॥ ఎందరు సతులో యెందరు సుతులో। యిందు నందు నెట్లెరిగే నేను॥

చ॥ మలయుచు నాయభిమానములని నే-। కెలన నిపుడు వెదకే నంటే।
పలుయోనులలో పలుమారు బొడమిన। చలమరి నా తొలి జన్మంబులను॥

చ॥ గరిమెల బాణి గ్రహణము సేసిన। సిరుల చెలుల గలనే నంటే।
తరుణుల గురుతుల తలపున మరచితి। పరగిన బహు కల్పంబుల యందు॥

చ॥ శ్రీవేంకటగిరి చెలువుని యాజ్ఞల। భావించియెకరి చైకొంటి।
తావుల జూడగ తగిలిన కోర్కుల। భావరతుల బెంబడి మనసందు॥